# 16 కథల ఉపాయాలు

ఈ  పుస్తకంలో మేము ఒక ప్రాథమిక నమూనాను వాడడం జరిగింది - నా కథ లక్ష్యం ఏమిటి? నేను ఎవరితో మాట్లాడాలి? నేను ఏమి అడగాలి? ఇది వివిధ రకాల రహదారి భద్రతా కథల ద్వారా మీకు దిశానిర్దేశం చేస్తుంది. వీటిలో చిన్న రోడ్డు ప్రమాదం నుండి రహదారి భద్రతకు సంబంధించిన అత్యంత ప్రతిష్ఠాత్మక కథల వరకూ క్లిష్టమైన ప్రజా అరోగ్య అంశములుగా ప్రస్తావించబడ్డాయి. ఈ జాబితా ఎంత మాత్రమూ విస్తృతమైనది కాదు. వీటి ఉద్దేశ్యం నిన్ను సరి అయిన దిశలో నడిపించడం మరియు వివిధ సందర్భాలలో ఏ ఏ మార్గాలలో ఈ రహదారి భద్రతా కథలను సంప్రదించాలో తెలియజేసే ఆలోచనలు నీకు కలిగించడం.

# రోడ్డు ప్రమాద నివేదిక, రహదారి భద్రతా నివేదికకు మారుటకు 5 చిట్కాలు

సుబేందురాయ్, ఎడిటర్,
హిందూస్థాన్ టైమ్స్



*సుబేందురాయ్ గతంలో న్యూఢిల్లీలోని ద హిందూస్థాన్ టైమ్స్‌కు సహాయ సంపాదకుడిగా పనిచేశారు. ఈ పాత్రలో ఈయన నగర ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ నుండి రహదారి భద్రతా పర్యవేక్షణ వరకూ వివిధ అంశాలపై పట్టు పొందారు. మరియు రోడ్డు ప్రమాద గాయాలు మరియు రోడ్డు భద్రత మీద వివిధ రకాల అంశాలను గురించిన లోతైన కథలను ప్రచురించాడు.*

1. రోడ్డు ప్రమాదం ఏదో యాదృశ్చికంగా జరిగిన సంఘటన కాదు: లోతుగా తవ్వి, అది ఎందుకు జరిగిందో అడుగు.
2. నీ రోడ్డు ప్రమాద కథలను భద్రపరచు. అలా భద్రపరిచిన రికార్డులను తిరగి ఉపయోగించు. వీటిని ఒకదానితో ఒకటి జత కలుపు. ఒక్క సంఘటనను మించి ఆలోచించు.
3. ఒక ప్రాణాంతకమైన రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు దాని వ్రాసినంత మాత్రాన ఆ పనిని పూర్తి చేసినట్లు కాదు. దానిపై మీ పరిశోధన కొనసాగించండి. మరియు ఆ రోడ్డు ప్రమాద కారణాలు పూర్తిగా పరిశోధించబడే వరకూ దాని గురించి వ్రాయి.
4. రోడ్డు ప్రమాదం జరిగే వరకూ ఎదురుచూడవద్దు, వివిధ ప్రమాద సంభావ్యతల గురించి వ్రాసి వాటి గురించి నిపుణుల అభిప్రాయాలు తీసుకొనండి.
5. కథను వ్రాసేటప్పుడు, నీవు, నీ కథలను చదివే వారందరూ రోడ్లను ఉపయోగించే వారేననే సంగతి మీ మనసులో ఉంచుకొనండి; నీవు వ్రాసే విషయాలు మీ అందరికీ అన్వయించబడతాయి.



### నా కథ లక్ష్యం ఏమిటి?

➜ ఒక ప్రాణాంతకమైన ప్రమాదం.

### నేను ఎవరితో మాట్లాడాలి?

➜ పోలీసు మరియు ఈ ప్రమాదము జరిగినప్పుడు మొదట ప్రతి స్పందించినవారు: పోలీసు ఉన్నతాధికారులు.

### నేను ఏమి అడగాలి?

➜ ఈ ప్రమాదమునకు కారణం ఏమిటి?

➜ ఈ ప్రమాద కారకాలు ఏమిటి?

➜ ఈ ప్రమాదమును నివారించగలిగినవి ఏమైనా ఉన్నాయా?

➜ ఇటువంటి ప్రమాదాలు నివారించుటకు ట్రాఫిక్ పోలీసులు ఏమి చేస్తున్నారు?

➜ పోలీసులు ఇంకా భిన్నంగా ఏమి చేయగలరు?

➜ ఇటువంటి ప్రమాదాలను నమోదు చేయుటకు ఎటువంటి వ్యవస్థలు (ఈవెంట్ డేటా రికార్డర్) ఉన్నాయి?

➜ ఈ వ్యవస్థలు దీనికి సంబంధించిన ఇతర వ్యవస్థలతో అను సంధానించబడ్డాయా?



### నా కథ లక్ష్యం ఏమిటి?

➜ చట్టం అమలు.

### నేను ఎవరితో మాట్లాడాలి?

➜ పై స్థాయిలో ఉన్న పోలీసు అధికారులు, రాజకీయనాయకులు, న్యాయ నిపుణులు, రహదారి భద్రతా నిపుణులు.

### నేను ఏమి అడగాలి?

➜ రహదారి భద్రతా నిబంధనలు స్థిరంగా అమలు చేయబడ్డాయా? ➜ అలా కాకపోతే దానికి కారణం ఏమిటి? ➜ కావలసిన వనరులు అనగా తగినంత సిబ్బంది, పరికరాలు లేక ఆర్థిక వనరులు లేకపోవడమా?

అవినీతి? ➜ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియమాలు సురక్షితంగా అమలు చేయగలరా? వారు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఈ ప్రమాదంతో గాయపడకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలు ఉన్నాయా?



## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ నీవు గుర్తించిన ఒక ప్రత్యేకమైన రహదారి భద్రతా సమస్య మరియు ధీటైన పరిష్కారం

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ సంభందిత రవాణా సంస్థ మంత్రిత్వశాఖలోని ప్రభుత్వ అధికారులతో, విద్యారంగంలోని రహదారి భద్రతా నిపుణులు లేక యన్.జి.ఒలు.

## నేను ఏమి అడగాలి?

➜ ఈ సమస్యను ఏ విధంగా నిర్వచిస్తారు?

➜ ఈ ముగింపును సమర్థించే లక్ష్యం ఏమిటి?

➜ ఈ సమస్య ఏ విధంగా పరిష్కరించగలం?

➜ సూచించబడిన పరిష్కారమును సమర్థించే సాక్ష్యం ఉన్నదా?

➜ ఈ విషయాలలో ప్రక్క దేశాలు ఏ విధానాన్ని అవలంబిస్తున్నాయి ➜ ఈ సమస్యను పరిష్కరించడానికి ఉన్న ప్రధాన అవరోధాలు ఏమిటి?





## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ రహదారి భద్రతా నిర్వహణను గురించిన "ఒక పెద్ద కథ".

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ ఆరోగ్య మంత్రిత్వ శాఖ, అంతర్గత వ్యవహారాలు లేక రవాణా మంత్రిత్వశాఖలలోని ప్రభుత్వ అధికారులతో, ఇతర ప్రధాన సంస్థలు (రహదారి భద్రతా అధికారులు లేక బోర్డులు)

## నేను ఏమి అడగాలి?

➜ ఈ దేశంలో రహదారి భద్రతకు బాధ్యులెవరు?

➜ ఏ విధంగా రహదారి భద్రత నిర్వహించబడుతున్నది?

➜ అందుకు బాధ్యత వహిస్తున్న సంస్థ సంబంధిత ప్రభుత్వ సంస్థలతో ఏ విధంగా సమన్వయం చేస్తున్నది?

➜ వేటిని మెరుగు పరచవలసిన అవసరత ఉన్నది?

➜ ప్రస్తుతం వాడుతున్న గణాంక నమోదు పరికరాలు ఏమిటి? (డేటా సిస్టమ్స్) ఇవి అనుసంధానించబడ్డాయా? ఉదాహరణకు గాయాలు మరియు మరణాలు ఏ విధంగా నమోదు అవుతున్నాయి?

➜ ఈ సమాచారము ఎవరికి అందుబాటులో ఉన్నది?

➜ అందుబాటులో ఉన్న ఈ గణాంకాలు, రహదారి భద్రతను మెరుగుపరచుటలో ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?



## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ రహదారులను వినియోగించే నిర్ధిష్ట సమూహాలు

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ నీ దేశంలోని రహదారి వినియోగదారుల సమాఖ్యలు, ఉదాహరణకు సైకిల్ చోదకులు, కాలినడకన నడిచేవారు, టాక్సీడ్రైవర్‌లు, ట్రాఫిక్ అధికారులు. వీరికి అదనంగా ఈ సమస్యకు ప్రత్యక్ష సాక్షులుగా ఉండే వీధి వర్తకులు.

## నేను ఏమి అడగాలి?

➜ రహదారిని ఉపయోగించే నిర్ధిష్ట సమూహపు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రమాదాలు లేక ఆపద ఏమిటి? ➜ రహదారులను వినియోగించే ఇతర సమూహపు ప్రజలు ఎదుర్కొనే సమస్యలకు ఇవి ఎందుకు భిన్నంగా ఉన్నాయి?

➜ ఈ సమూహానికి సంబంధించి అందుబాటులో ఉన్న గణాంకాలు ఏమిటి?

➜ ఒక ప్రత్యేకమైన చట్టము లేక మౌళిక సదుపాయాల కల్పన ద్వారా ఈ సమూహపు ప్రజలకు రక్షణ కల్పించగలమా?

➜ ఈ రంగంలో చేయగలిగిన ఉత్తమ పద్దతులు ఏవీ?

➜ వాటికున్న సాక్ష్యం ఏమిటి?

➜ ఈ ఉత్తమ పద్దతులు నీ దేశంలో ఉన్న వాస్తవ పరిస్థితికి సరిపోతాయా?

➜ ఎలా మరియు ఎందుకు?




## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ స్థానిక ప్రజా ఆరోగ్య సమస్యగా రహదారి భద్రత

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ వైద్యశాల మరియు ప్రవేటు ఆసుపత్రుల నిర్వాహకులతో, ఆరోగ్య మంత్రిత్వశాఖతో, సీనియర్ పోలీసు అధికారులతో మరియు రహదారి భద్రతా నిపుణులతో

## నేను ఏమి అడగాలి?

➜ మీ వైద్యశాలలో లేక క్లీనిక్‌లలో రోడ్డు ప్రమాద భాదితులను ఎంత శాతం చేర్చుకొంటున్నారు?

➜ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఎటువంటి సంరక్షణా చర్యల అవసరత ఉన్నది?

➜ మీరు కల్పిస్తున్న సౌకర్యాలను సగటున ఎంత సమయం వారు ఉపయోగించుకొంటున్నారు?

➜ మీ వైద్య సహాయానికి సగటున ఎంత డబ్బు తీసుకొంటున్నారు?

➜ మీ వద్ద వైద్యం చేయించుకొని వెళ్ళిన తరువాత వారి పరిస్థితులు ఏ విధంగా ఉంటున్నాయి?

➜ రోడ్డు ప్రమాద గాయాలకు సత్వర వైద్యం చేయుటకు మీకు ఇంకా కావలసిన వనరులు ఏమిటి? పడకలు? నిపుణులు? శస్త్ర చికిత్స గదులు, ఎక్స్-రే పరికరాలు, అత్యవసర పరికరాలు? రికవరీ పరికరాలు? ఏమైనా కావాలా?



## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ రోడ్డు ప్రమాదంలో గాయపడిన అనంతరం అందించవలసిన సేవలు

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ పునరావాస మరియు ఫిజియోథెరపి కేంద్రాలు మరియు రోడ్డు ప్రమాద భాధితులు మరియు బాధిత సమాఖ్యలు

## నేను ఏమి అడగాలి?

➜ మీ దగ్గర ఉన్న రోగులలో ఎంత శాతం మంది రోడ్డు ప్రమాదంలో గాయపడినవారు ఉన్నారు?

➜ వారు ఎదుర్కొనే శరీర సంబంధమైన సవాళ్ళు ఏమిటి? ➜ తీవ్రంగా గాయపడిన తరువాత వారి జీవితం ఎలా మారింది? ➜ మీ పునరావాస/ సహాయ కేంద్రం విడిచి వెళ్ళిన తరువాత వారి పరిస్థితి ఏమిటి?

➜ గాయపడిన ఒక్క వ్యక్తికి సగటున ఎంత కాలం మీ సేవలు అందిస్తారు, వారి వద్ద ఎంత డబ్బు తీసుకొంటారు? ➜ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి సేవలందించడంలో మీరు ఎదుర్కొనే సవాళ్ళు ఏమిటి?



## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ అత్యవసర సేవలు

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ అత్యవసర వైద్య సేవలు అందించే వ్యక్తులు మరియు నిర్వాహకులు. ప్రభుత్వ మరియు ప్రైవేటు నిర్వాహకులు ఇద్దరితో మాట్లాడాలి. వైద్యశాలలో అత్యవసర సేవలు అందించే సిబ్బంది.

## నేను ఏమి అడగాలి?

➜ మీ దేశంలో ఉన్న అత్యవసర సేవలు ఏమిటి?

➜ ఎటువంటి సేవలు కొదువగా ఉన్నాయి?

➜ ఈ ఖర్చును ఎవరు భరిస్తారు? ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో అందించబడే ప్రతి సేవలో అనుకూల మరియు ప్రతికూల అంశములు ఏమిటి?

➜ వైద్యశాలలో ఉండే అత్యవసర సేవల సిబ్బంది వారికి అందుబాటులో ఉన్న స్థానిక అత్యవసర సేవల నాణ్యత గురించి ఏమని చెప్తా?

➜ రోడ్డు ప్రమాద బాధితులు ఎటువంటి శిక్షణ లేని వారి చేత వైద్యశాలకు తీసుకొని పోబడితే ఎదురయ్యే సమస్యలు ఏమిటి?

➜ సామన్య ప్రజలు, రోడ్డు ప్రమాద బాధితులను స్వచ్ఛందంగా వైద్యశాలలకు తరలించినప్పుడు, వారు ఎటువంటి కోర్టు కేసులను ఎదుర్కొనకుండా నిరోధించే చట్టాలు ఏమైనా ఉన్నాయా?



### నా కథ లక్ష్యం ఏమిటి?

➜ పరిష్కారంలో భాగంగా ప్రమాణాలు మరియు సాంకేతికత

### నేను ఎవరితో మాట్లాడాలి?

➜ పారిశ్రామిక మరియు విద్యారంగ నిపుణులతో, పరీక్షా కేంద్రాలలో పని చేస్తున్న సిబ్బంది. అంతర్జాతీయ యన్.సి.ఎ.పి సిబ్బంది, వినియోగదారుల సమూహాలు, పోలీసు అధికారులు మరియు రోడ్డు భద్రతా నిపుణులు.

### నేను ఏమి అడగాలి?

➜ కొన్ని రకాల ప్రవర్తనలను నియంత్రించేందుకు లేక చట్టాలను అమలు చేయుటకు అందుబాటులోనికి వచ్చిన సరిక్రొత్త సాంకేతిక పరిష్కారాలు ఏమిటి?

➜ ఏ వాహన తయారీదారులు ఉత్తమ భద్రతా గణాంకాలు కలిగి ఉన్నారు? ➜ వాహన తయారీలో భద్రతా పరమైన సౌకర్యాలు తప్పక కల్పించాలనే నిబంధనలు ఉన్నాయా? ➜ హెల్మెట్లు తదితర భద్రతా సామగ్రి తప్పక వాడాలనే చట్టాలు ఉన్నాయా? ➜ అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గ స్థాయిలో స్థానిక చట్టాలు ఉన్నాయా?

➜ ఈ ప్రమాణాలు అందరికీ అందుబాటులో ఉండి అందరూ వినియోగించగలుగుతున్నారా మరియు పరిశ్రమ స్థాయిలో మరియు వినియోగదారుడి వ్యక్తిగత స్థాయిలో ఇవి అమలు పరచబడుతున్నాయా?



### నా కథ లక్ష్యం ఏమిటి?

➜ ఆభద్రతా చర్యలు మరియు మధ్యవర్తిత్వాల యొక్క సౌలభ్యత మరియు వాటి ఖరీదు (భరించగలిగే స్థాయిలో ఉన్నదా?) వివరములు

### నేను ఎవరితో మాట్లాడాలి?

➜ అత్యవసర వైద్య సేవలు అందించే వ్యక్తులు మరియు నిర్వాహకులు. ప్రభుత్వ మరియు ప్రైవేటు నిర్వాహకులు ఇద్దరితో మాట్లాడాలి. వైద్యశాలలో అత్యవసర సేవలు అందించే సిబ్బంది.వినియోగదారుల సంస్థలు, మార్కెట్ పరిశోధనా సంస్థలు, చిల్లర వర్తకులు, యన్.సి.ఎ.పి లాంటి అంతర్జాతీయ సంస్థలు

### నేను ఏమి అడగాలి?

➜ మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవి ఏవి?

➜ మార్కెట్‌లో అందుబాటులో ఉన్న హెల్మెట్‌లు మరియు చిన్న పిల్లలు ఉపయోగించకుండా నిరోధించగలిగే పరికరాలు వంటివి చట్ట ప్రమాణాల స్థాయిలో ఉన్నాయా?

➜ ఈ వస్తువులను గురించి వినియోగదారులు ఏమి ఆలోచిస్తున్నారు?

➜ ఈ వస్తువుల పట్ల వినియోగదారుల వైఖరి మరియు వారి ప్రవర్తన గురించి మార్కెట్ పరిశోధనా అధ్యయనాలు ఏమి చెప్తున్నాయి?



## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ రాజకీయ మరియు అభివృద్ధి ప్రాధాన్యతగా రహదారి భద్రత

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ వివిధ రాజకీయ పార్టీలలోని ప్రతినిధులు, ప్రత్యేకించి ఎన్నికల సమయాలలో, లేక అభ్యర్థులతో, ఎక్కువగా ఎన్నికల సమయంలో, సంబంధిత ప్రభుత్వరంగ సంస్థల అధికారులతో, రహదారి భద్రతా నిపుణులు మరియు రహదారి భద్రతా యన్.జి.ఒ. లతో.

## నేను ఏమి అడగాలి?

➜ స్థానిక లేక జాతీయ రాజకీయ నాయకులు

➜ ఎవరైనా రోడ్డు భద్రతను రాజకీయ ప్రాధాన్య అంశముగా పరిగణించారా? ➜ వారు లేవనెత్తుతున్న అంశములు ఏమిటి? అది ప్రాధాన్యతా అంశముగా ఉండాలని వారు ఎందుకు అనుకొంటున్నారు? ➜ రహదారి భద్రతను అభివృద్ధి ప్రాధాన్య అంశముగా పరిగణించడం వెనుక ఉన్న హేతుబద్ధత ఏమిటి?

➜ రహదారి భద్రతను అభివృద్ధి ప్రాధాన్య అంశముగా పరిగణించాలనే వాదనను సమర్థించే గణాంకాలు ఏమైనా ఉన్నాయా?



## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ సురక్షితమైన మరియు పర్యావరణహిత ప్రత్యామ్నాయ రవాణా వ్యవస్థ.

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ పర్యావరణవేత్తలు మరియు పర్యావరణ పరిరక్షణ సంస్థలు, పట్టణ ప్రణాళికావేత్తలు ప్రత్యేకించి పర్యావరణహిత ప్రయాణ సాధనాలపై లేక ప్రత్యామ్నాయ ప్రయాణాల గురించి పని చేస్తున్న వారిని.

## నేను ఏమి అడగాలి?

➜ మీ నగరంలో అనుకూలమైన ప్రత్యామ్నాయ ప్రయాణ సౌకర్యాలు ఏమిటి?

➜ ఈ ప్రత్యామ్నాయాలను ఎవరైనా ప్రచారం చేస్తున్నారా?

➜ ఈ ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాల వలన పొందే ఆర్థిక మరియు ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి?

➜ సురక్షిత రహదారులు మరియు మరింత జనావాస నగరాలకు మధ్య సంబంధం ఏమైనా ఉన్నదా?

➜ పర్యావరణహిత ప్రయాణ సాధనాలు అనగా ఏమిటి? మరియు రహదారి భద్రతకు ఇది ఏ విధంగా సరిపోతుంది?



### నా కథ లక్ష్యం ఏమిటి?

- ➜ సురక్షితమైన రహదారులు మరియు ఉత్తమ రవాణా మౌళిక సదుపాయాలు

### నేను ఎవరితో మాట్లాడాలి?

- ➜ రహదారి భద్రతా ఇంజనీర్లతో, మౌళిక సదుపాయాల నిపుణులతో, వీరిలో ప్రపంచ బ్యాంకు ఐ.ఆర్.ఎ.పి మరియు ఐరోపా సమాఖ్య వారితో.

### నేను ఏమి అడగాలి?

- ➜ సమర్థవంతమైన మరియు సురక్షితమైన రహదారులను ఏ విధంగా నిర్మించాలి?
- ➜ రహదారి నిర్మాణంలో భద్రతను కలపడానికి ఎంత ఖర్చు అవుతుంది?
- ➜ దీనికి సంబంధిత గణాంకాలు ఉన్నాయా? 1.ఏఏ భద్రతా నియమాలను కలపాలి? ఎలా కలపాలి అనే విషయాన్ని నిర్ణయించేది ఎవరు? క్రొత్తగా నిర్మిస్తున్న రహదారులలో భద్రతా అంశాలు జోడించడానికి స్థానిక చట్టాల అవసరత ఉన్నదా?
- ➜ వాహన రద్దీ మరియు రోడ్డు స్థితిగతులు మరియు మౌళిక సదుపాయాలు ఏఏ పాళ్ళలో ఉండాలి?
- ➜ రహదారి వినియోగదారులకు కలిగే ప్రమాద అంశాలు మరియు వారి అవసరతలు పరిగణించబడ్డాయా?



### నా కథ లక్ష్యం ఏమిటి?

- ➜ రహదారి భద్రతకు సంబంధించిన ఆర్థిక-వ్యయ ప్రయోజన విశ్లేషణ

### నేను ఎవరితో మాట్లాడాలి?

- ➜ ఆర్థికవేత్తలు, ప్రత్యేకించి ఆరోగ్య పరమైన వ్యయాలు మరియు అభివృద్ధిపై నిపుణత కలవారు, అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, పెట్టుబడిదారులు మరియు వ్యాపారవేత్తలు, అభివృద్ధి రంగ నిపుణులు.

### నేను ఏమి అడగాలి?

- ➜ ప్రమాద నివారణ ఖర్చును ప్రమాద అనంతర ఖర్చుతో ఏవిధంగా పోల్చవచ్చు?
- ➜ రోడ్డు ప్రమాద గాయాలు మరియు మరణాలు జిడిపి పై ఎటువంటి ప్రభావాన్ని కలిగి ఉంటాయి?
- ➜ పరోక్ష వ్యయాలను ఏవిధంగా లెక్కించాలి?
- ➜ రోడ్డు ప్రమాద గాయాలకు మరియు దారిద్ర్యమునకు సంబంధం ఉన్నదా?
- ➜ అత్యల్ప రహదారి భద్రతా ప్రమాణాల గణాంకాల వలన పెట్టుబడిదారులు రాకుండా నిరోధించబడి తద్వారా ఆర్థిక అభివృద్ధి మందగిస్తుందా?

## నా కథ లక్ష్యం ఏమిటి?

➜ రహదారి భద్రతా చట్టాలు.

## నేను ఎవరితో మాట్లాడాలి?

➜ న్యాయ నిపుణులు, శాసనసభ్యులు రహదారి భద్రత పట్ల ఆసక్తి కలిగిన బృందాలు, పోలీసులు, రహదారి భద్రత గురించి పరిశోధిస్తున్న సంస్థలు మరియు విద్యావేత్తలు.

## నేను ఏమి అడగాలి?

➜ దేశంలోని చట్టాలలోని లోపాలు ఏమిటి? లేక వాటిలో చేర్చవలసినవి ఏమిటి? ➜ ఏ దేశంలో అత్యుత్తమ రహదారి చట్టాలు ఉన్నాయి? ➜మంచి రహదారి భద్రతా చట్టంలో ఏమి ఉండాలి? ➜ఎందుకు? ఉత్తమ అభ్యాసాలకు సంబంధించిన సమాచారం నాకు ఎక్కడ దొరుకుతుంది? ➜ ప్రత్యేకించి ఒక దేశంలో ఇటువంటి చట్టాలు అమలు ➜ అయ్యేలా చూసేందుకు ఏమైనా మధ్యవర్తిత్వం చేయవలసిన అవసరత ఉన్నదా? ➜ ఇటువంటి చట్టాలు రూపొందించడంలో ఈ అంశానికి సంబంధించిన ఆసక్తి కలిగిన వారి ➜ అభిప్రాయాలు పరిగణించబడుతున్నాయా? రహదారి భద్రతా చట్టాలు పునరుద్ధరించబడి నవీనీకరించబడ్డాయా? అయితే ఎంత తరచుగా? ➜ ఈ మార్పులు ప్రజలకు ఏవిధంగా తెలియజేయబడ్డాయి?

Published by the **World Health Organization**
in **2015** under the title **16 Story Ideas**
**© World Health Organization 2015**

**The World Health Organization** has granted a translation and publication permission for an edition in **Telugu** to **Indian Federation of Road Safety**, which is solely responsible for the quality and faithfulness of the **Telugu** translation. In the event of any inconsistency between the English and the Telugu editions, the original English edition shall be the binding and authentic edition.

**16 కథల ఉపాయాలు**

**© Indian Federation of Road Safety 2018**